
# మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆరే..

- ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన దొడ్లపహాడ్ గ్రామస్తులు
- అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి ఇంట్లో వివరించాలి



గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కల్వకుర్తి, నవంబర్ 7: మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ పదవి చేపట్టనున్నారని బీఆర్ఎస్ అభ్యర్థి, కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ ముఖ్యమంత్రి కాకుండా ఏశక్తీ అడ్డుకోలేదన్నారు. మాడ్గుల మండలం దొడ్లపహాడ్ గ్రామానికి చెందిన 50 మంది వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు మంగళవారం ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే ఆహ్వానించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే బీఆర్ఎస్ పార్టీకి శ్రీరామరక్ష అన్ని పేర్కొన్నారు. చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు వివరించాలని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పిలుపునిచ్చారు. కొత్త, పాత అనే తారతమ్యం లేకుండా బీఆర్ఎస్ కార్యకర్తలు ఐక్యంగా ముందుకు సాగాలని కోరారు. ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న విషప్రచారాన్ని తిప్పి కొట్టేవిధంగా, బీఆర్ఎస్ పార్టీ పథకాలను వివరించాలని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధిలో ముందుకుసాగుతుందని, లేని పక్షంలో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందనే విషయాన్ని ప్రజలందరికీ వివరించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, బీఆర్ఎస్ నాయకులు విజయ్‌గౌడ్, జైపాల్‌నాయక్, మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌కు భారీ మెజార్టీ ఖాయం



వెల్దండలో మాట్లాడుతున్న భాస్కర్‌రావు

వెల్దండ నవంబర్ 7: కల్వకుర్తి అసెంబ్లీ ఎన్నికల్లో 50వేల మెజార్టీతో బీఆర్ఎస్‌అభ్యర్థి జైపాల్‌యాదవ్ గెలుపు ఖాయమని మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు భాస్కర్‌రావు, బైరాపూర్ సర్పంచు అన్నారు. మంగళవారం వెల్దండ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. కల్వకుర్తి అసెంబ్లీ ఎన్నికల్లో జైపాల్‌యాదవ్ భారీ మెజార్టీతో గెలిపించి కేసీఆర్‌కు కానుకగా ఇద్దామన్నారు. కాంగ్రెస్, బీజేపీలకు బుద్ధి చెప్పేందుకే కేటీఆర్ సభకు ప్రజలు తండోపతండాలకు వచ్చారన్నారు. కల్వకుర్తి ప్రజలంతా బీఆర్ఎస్ వెంటే ఉన్నారన్నారు. సమావేశంలో సర్పంచ్ శ్రీనునాయక్, అంజినాయక్, బాలు నాయకులు, గోపాల్‌నాయక్, సోమయ్య, భీమయ్యగౌడ్, మత్స్యశాఖ డైరెక్టర్ వెంకటయ్య, బాలు, మల్లయ్య, రాము, ఆనంద్, శివ, ఆర్కెగౌడ్, శ్రీను, రాజు, వెంకట్, గజిని శ్రీను, శంకర్, జంగు తదితరులు ఉన్నారు.

## పేదలను ఆదుకోవడమే ట్రస్టు లక్ష్యం

కడ్తాల్, నవంబర్ 7: నిరుపేదలను ఆదుకోవడమే లక్ష్యంగా రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టు పనిచేస్తున్నదని జెడ్పీటీసీ, ట్రస్టు చైర్మన్ దశరథ్‌నాయక్ అన్నారు. మండల పరిధిలోని మక్తమాదారానికి చెందిన సిరిగిరి రవీందర్ సోమవారం మృతి చెందగా, పదిరోజుల కిందట ఆమంచ లింగం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ మంగళవారం ఉదయం స్థానిక ప్రజాప్రతినిధులతో బాధిత కుటుంబాలను పరామర్శించారు. ట్రస్టు తరపున ఒక్కో కుటుంబానికి రూ.5వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆనంద్, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్‌గుప్తా, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు వీరయ్య, సర్పంచులు సులోచన, హరిచంద్ నాయక్, ఎంపీటీసీలు మంజుల, ప్రియ, ఉప సర్పంచ్ గణేశ్, బీఆర్ఎస్ సెల్ అధ్యక్షుడు సత్యనారాయణగౌడ్, నాయకులు సాయిలు,చంద్రమౌళి, రమేశ్‌నాయక్, జనీల్, చెన్నయ్య, కృష్ణయ్య, మల్లేశ్, శ్రీకాంత్, నరేందర్, రాజు, ఉన్నారు.



బాధిత కుటుంబానికి సాయం అందజేస్తున్న దశరథ్‌నాయక్

## సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లోకి..



పార్టీలో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలకు కండువాలు కప్పుతున్న జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, వైస్ ఎంపీపీ ఆనంద్

కడ్తాల్, నవంబర్ 7:బీఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని కాన్గుబావి తండాకి చెందిన విస్లావత్ రాజు, నేనావత్ లక్ష్మణ్‌తోపాటు 10 మంది కాంగ్రెస్ కార్యకర్తలు జెడ్పీటీసీ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన గులాబీ కండువాలు కప్పారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి గిరిజనుల చిరకాల కలని సీఎం కేసీఆర్ నెరవేర్చారని, గిరిజన తండాలకు మహర్దశ పట్టిందని, మండలంలోని ప్రతి తండాకి బీటీ రోడ్డు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ నాయకులు గిరిజనులను కేవలం ఓటు బ్యాంక్‌గానే వాడుకున్నాయని ఆరోపించారు. తండాలను జీపీలుగా మార్చిన సీఎం కేసీఆర్ గిరిజన గుండెల్లో చిరకాలం ఉంటారని వివరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆనంద్, ఎంపీటీసీ లచ్చిరాంనాయక్, ఉప సర్పంచులు శారద, పాండునాయక్, పీఏసీఏస్ డైరెక్టర్ సేవ్యానాయక్, నాయకులు పాల్గొన్నారు.

## ఆత్మీయసమ్మేళనానికితర లినగొ ల్లకురుమలు



ఆత్మీయ సమ్మేళనానికి తరలుతున్న గొల్లకురుమలు

కడ్తాల్, నవంబర్ 7: బీఆర్ఎస్ ప్రభుత్వం గొల్లకురుమల సంక్షేమానికి పెద్దపీట వేసిందని మండల గొర్లకాపరుల సంఘం నాయకులు అన్నారు. మంగళవారం ఆమనగల్లు పట్టణంలో నిర్వహించిన తాలూకా స్థాయి గొర్రెలకాపరుల ఆత్మీయ సమ్మేళనానికి, కడ్తాల్ మండలం నుంచి గొల్లకురుమలు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించి వాహనాల్లో బయలుదేరారు. తరలిన వారిలో రామకృష్ణ, యాదయ్య, కృష్ణ య్య, వెంకటేశ్, శేఖర్, ముత్యాలు, నాగార్జున్, రాజు, లింగం, రమేశ్, రాజేందర్, రాములు, అంజ య్య, చెన్నయ్య, శ్రీశైలం, భిక్షపతి, రవి, యాదయ్య, అయిలయ్య, రామచంద్రయ్య, లక్ష్మీనారాయణ, ఐలయ్య, శివ, జంగయ్య, మహేశ్, మల్లేశ్, బీరప్ప, శ్రీను, జగన్, సత్తయ్య ఉన్నారు.

## బీఆర్ఎస్‌పా లనలోప్రజలుసు భిక్షం



చెన్నంపల్లిలో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

ఆమనగల్లు, నవంబర్ 7: బీఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉన్నారని ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు పోలేపల్లి ఎంపీటీసీ దోనాదుల కుమార్ అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌కు మద్దతుగా మండల పరిధిలోని చెన్నంపల్లి (మాలేపల్లి)లో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు దొడ్డి పరమేశ్ ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో వైస్ చైర్మన్ సత్యం, ఉప సర్పంచ్ బోదాసు అలివేలు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కృష్ణ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీనూనాయక్, పంతు నాయక్, కృష్ణయ్య, చెన్న కేశవులు, నాయకులు బొబ్బి లి, లక్ష్మయ్య, రామస్వామి, రాఘవేందర్, లక్ష్మయ్య, వెంకటేశ్, మల్లేశ్, శివ, వెంకటపురం శివ, శ్రీనివాస్‌రావు, వెంకటయ్య, విజేందర్

## కులవృత్తులకు బీఆర్ఎస్ పెద్దపీట



రజక సంఘ సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్‌రెడ్డి

కల్వకుర్తి, నవంబర్ 7: రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం కలువృత్తుల సంక్షేమానికి పెద్దపీట వేసిందని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యంతోపాటు ఆయన హాజరయ్యారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం కులవృత్తుల వారు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు ప్రోత్సహించారని, కులవృత్తుల బలోపేతానికి ఇతోధికంగా నిధులు కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు. అండగా నిలిచిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో రజక సంఘ నాయకులు వెంకటయ్య, అంజయ్య, నాగరాజు, కృష్ణయ్య, శ్రీనివాసులు, రాములు, కరుణాకర్ పాల్గొన్నారు.

### మాజీ ఎంఐఎం నేతను కలిసిన ఫుడ్ కమిషన్ చైర్మన్

కల్వకుర్తి పట్టణానికి చెందిన మాజీ ఎంఐఎం నేత, మాజీ కౌన్సిలర్ నయీంను మంగళవారం ఎడ్మసత్యంతో కలిసి రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి కలిశారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌తో కలిసి పనిచేయాలని, బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపులో పాల్పంచుకోవాలని కోరారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డిని నయీం శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షాహెద్, వెల్దండ మాజీ ఎంపీపీ రాంరెడ్డి, మైనార్టీ నాయకుడు ఖాదర్, అంజద్‌ఖాన్, ముక్రం పాల్గొన్నారు.

## పంజుగులలో బీఆర్ఎస్‌వీ ప్రచారం



గ్రామస్తులతో మాట్లాడుతున్న గణేశ్

కల్వకుర్తి, నవంబర్ 7: కల్వకుర్తి మండలం పంజుగుల గ్రామంలో మంగళవారం భారత జాగృతి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు గణేశ్ బీఆర్ఎస్ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం చేశారు. బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలకు అందుతాయని, ముఖ్యమంత్రి కేసీఆర్ ఉంటేనే అందరికీ మంచి జరుగుతుందని, రైతులకు రైతుబంధు వంటి పథకాలు, వృద్ధులకు, వితంతువులను పింఛన్ వస్తుందని చెప్పారు. కారుగుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్‌యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాలుగో రోజు రెండు నామినేషన్లు

కల్వకుర్తి రూరల్, నవంబర్ 7: కల్వకుర్తిలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో మంగళవారం నాలుగోరోజు రెండు నామినేషన్లు దాఖలయ్యాయి. శుక్రవారం నుంచి మంగళవారం వరకు అభ్యర్థుల నుంచి మొత్తం 6 నామినేషన్లు స్వీకరించినట్లు ఆర్‌వో శ్రీను పేర్కొన్నారు. నాలుగో రోజు ఎన్‌సీపీ పార్టీ అభ్యర్థి రాంచంద్రునాయక్, సోషలిస్ట్ యూనిటీ సెంటర్ ఆఫ్ ఇండియా కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిగా పాలాది కిరణ్‌కుమార్, బాదేపల్లి రాజుగౌడ్ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశారు.

## చెరువులో పడి వివాహిత మృతి

తలకొండపల్లి, నవంబర్7: మండల కేంద్రానికి సమీపంలో ఉన్న లింగయ్యకుంట చెరువులో సోమవారం రాత్రి అనుమానాస్పదంగా పెరుమాండ్ల శాంతమ్మ (47) అనే మహిళ మృతి చెందింది. తలకొండపల్లి ఎస్సై శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం... తలకొండపల్లికి చెందిన పెరుమాండ్ల శాంతమ్మ సోమవారం కనిపించకుండా పోయిన శాంతమ్మ మంగళవారం ఉదయం చెరువులో మునిగి మృతి చెందినట్లు గుర్తించారు. ఆమె సోదరుడు రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు తెలిపారు. శాంతమ్మ మానసికంగా, శారీరకంగా వికలాంగురాలని పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించామని ఎస్సై తెలిపారు.